పోలీస్ స్టేషన్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్ట్ పోలీస్ స్టేషన్లను శనివారం పరిశీలించారు. ముత్తుకూరు, కృష్ణపట్నం పోలీస్ స్టేషన్లో పరిశీలించడమే కాకుండా రికార్డులను కూడా తనిఖీ చేశారు. అలాగే సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా ఉంచుతున్నందుకై సిబ్బందిని ఆయన అభినందించారు. సిబ్బంది క్రమశిక్షణ కలిగి ఉండాలని, ప్రజల్లో పోలీసుల పనితీరు పట్ల మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ప్రచారం జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్టు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 11 ఆగస్టు, 2024. 4 పేజీలు

జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాం: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లా అభివృద్ధే తొలి ప్రాధాన్యతగా పనిచేస్తామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వేమిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువు తీరాక జరిగిన తొలి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాఅభివృద్ధి పథంలో పయనించేందుకు ఉపయోగ పడు తుందని భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే పార్లమెంట్ సభ్యుడిగా నెల్లూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఎలాంటి సహకారంకావాలన్నా చేసేందుకు తాను ముందుంటానని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించుకోదగిన సమస్యలకు ఇక్కడే పరిష్కారం చూపుతామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఒకవేళ ఆ విషయం రాష్ట్ర స్థాయిలో లేదా కేంద్రస్థాయిలో పరిష్కరించాల్సి వస్తే తప్పకుండా ఎంపీగా తాను, సహకారాలు ఉంటాయన్నారు. జిల్లాకు సంబంధించి కేంద్రస్థాయిలో పరిష్కారం కాగల సమస్యలేవైన తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నగరంలోనిదర్గామిట్టలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోవిద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్‌ఎం విజయలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక,పలురిజిష్టర్లను పరిశీలించారు.అనంతరం స్టోర్ రూమ్,విద్యార్థులనివాస గదులు,తరగతిగదులను కలెక్టర్ పరిశీలించారు. ఆరో తరగతి, పదోతరగతి గదిలో విద్యార్థులతో మమేకమైన కలెక్టర్, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలుకల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్‌తో పాటు విద్యార్థులకు కనీసవిషయ పరిజ్ఞానంఉండేలా ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు టైంటేబుల్ ప్రకారం తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. వసతి గృహానికి అవసరమైన చిన్నచిన్న రిపేర్లను స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ ద్వారా చేపట్టాలనిహెచ్‌ఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏప్రాజెక్టు అధికారి పరిమళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోపలి పేజీలలో....

రైతాంగానికి సాగునీరు అందించాలి అధికారులను ఆదేశించిన మంత్రులు ... 4లో

జిల్లాలో పలు స్టేషన్లను సందర్శించిన ఎస్పీ .....2లో

సమిష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడదాం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జిల్లా పరిషత్ సభ్యులందరూ పార్టీలకతీతంగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరారు. శనివారం నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంనకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, డి వి కృష్ణా రెడ్డి, కె రామకృష్ణ, ఇంటూరి నాగేశ్వర రావు తదితరులు హాజరయ్యారు. తొలుత నూతనంగా ఎన్నికై జడ్పీ సమావేశానికి విచ్చేసిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులకు చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సాదరంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా సమావేశం నుద్దేశించి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవతో పాల్గొనాలని, వారి ప్రాంత సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఇంకా రెండున్నరేళ్ల పదవీకాలం సమయముందని, దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి పరిపాలన అందించాలన్నారు. మండల పరిషత్ సమావేశాల్లోఆయా శాఖల అధికారులు తప్పని సరిగా పాల్గొనాలన్నారు. మండల స్థాయిల, గ్రామస్థాయిలో జరిగే సమావేశాల ద్వారా సాంకేతికత బదిలీ జరుగుతుందన్నారు. జిల్లాలో 85% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, అటువంటి రైతుల సమస్యలపై జెడ్పి సమావేశాల్లో ఎలుగెత్తి చాటాల్సినఅవసరంసభ్యులపై ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో జిల్లా లోని సాగునీటి ప్రాజెక్టులకు గ్రహణం పట్టిందని, చిన్నచిన్న రిపేర్లకు సైతం నోచుకోకుండా పూర్తిస్థాయిలో నిర్వహణ కొరవడిందన్నారు. అనేక విధాలుగా రైతాంగం నష్టపోయిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టుల ఆయకట్టును స్థిరీకరిస్తామన్నారు. సోమేశ్వరాలయాన్ని దేవాదాయ శాఖ నిధులతో పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం అనుభవమున్న ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినందున, వ్యవసాయపరంగా రైతులకు అన్ని విధాలుగా మేలుచేసి ఆదుకుంటామన్నారు. కేవలం రవాణా ఖర్చులు వసూలు చేస్తూ, ఇసుకను పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇసుక ద్వారా వచ్చిన కొద్ది మొత్తమును కూడా స్థానిక సంస్థలకే జమ చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా సభ్యులు లేవనెత్తినట్లుగా బుచ్చిరెడ్డిపాలెం లోని దేవాలయ భూముల్లో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహిస్తామన్నారు. జెడ్పి సభ్యులందరూ శాసన సభ్యులతో కలసికట్టుగా పనిచేసి తమ తమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. జిల్లాలో ఎటువంటి విత్తనాల కొరత, యూరియా కొరత లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా పంట చేతికొచ్చాక అమ్ముకునేందుకు సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా మండల కేంద్రాల్లో అవసరమైన చోట శీతల గిడ్డంగుల నిర్మాణానికి, హార్టికల్చర్ విభాగంలో కొబ్బరిని జోడించుటకు, జిల్లా రైతులు కొబ్బరి పంట సాగు చేసేవిధంగా తగు ప్రోత్సాహం అందిస్తామన్నారు. జిల్లాలోని వివిధ పంట కాలువల ఆయకట్టును స్థిరీకరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో పెండింగ్ లోఉన్న జిల్లాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. సర్వేపల్లిశాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా సాగు చేస్తున్న పంటల లెక్కలకు, ఈ క్రాప్ లో నమోదు చేస్తున్న పంటల లెక్కలకు వ్యత్యాసమున్నదన్నారు. భూసార పరీక్షలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులకు సంబంధించి గతంలో చేపట్టిన మోసపూరిత చర్యలు వల్ల చిన్న, సన్నకారు రైతులు నష్టపోయారన్నారు. కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాబోయే వ్యవసాయ సీజన్లో రైతులకు విత్తన కొరత లేకుండాచూడాలని,పండిన పంటను మంచి ధరకు అమ్ముకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

ఏపీటీఎఫ్ పోరాటాలు పలువురికి స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఏపీటీఎఫ్ జూబ్లీ వేడుకలుకు ముఖ్యఅతిథిగా హాజరైన.. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు టౌన్ హాల్లోజూబ్లీ వేడుకలు,విద్య వైజ్ఞానిక మహాసభలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలువురునేతలు చర్చించారు. అనంతరంప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికికృషిచేస్తున్నపలువురుదాతాలనుఏపీటీఎఫ్ నాయకులుతోకలిసి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంస్థ 80 సంవత్సరాలుపూర్తిచేసుకోవడం శుభ పరిణామమన్నారు . విద్యారంగా ,ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడి అనేక విజయాలు సాధించిందని తెలిపారు .ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఏపీటీఎఫ్ చేస్తున్న పోరాటాలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా, నిరంతరం తాను ఉపాధ్యాయ సమస్యలపై పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటీఎఫ్, రాష్ట్రఅధ్యక్షులు హృదయరాజ్, చిరంజీవి, జిల్లా అధ్యక్షులు సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఎంపిడివో బదిలీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం అభివృద్ధి అధికారి ఏ ప్రమీల రాణి ఈరోజు బదిలీ అయినారు. అసెంబ్లీ ఎలక్షన్స్ కొరకు బదిలీ మీద శ్రీకాళహస్తి మండల పరిషత్ అధికారిగా కందుకూరు మండల పరిషత్తు కార్యాలయ అభివృద్ధిగా వచ్చియు న్నారు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు తిరిగి శ్రీకాళహస్తికి అభివృద్ధి అధికారిగా ఈరోజు విధుల నుంచి తిరిగి వెళ్ళనున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలంలోని సచివాలయ గ్రామ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

జిల్లా అభివృదికి పాటుపడదాం

(మొదటి పేజీ తరువాయి)మిల్లర్ల పెత్తనాన్ని తగ్గించి, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పంట కాలువల ఆయకట్టును నూతనంగా స్థిరీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రజల జీవనాడి అయినటువంటి రాళ్లపాడు ప్రాజెక్టుకు సరైన నిర్వహణ లేదని, మైనర్ ఇరిగేషన్ కింద మోపాడు చెరువుకు సైతం నిర్వహణ లేదని, వీటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. శాసనమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లాలో ఇటీవల జరిగిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల నిర్వహణ, నెల్లూరు నగరంలోని కె ఎన్ ఆర్ పాఠశాలలో ప్రమాదవశాత్తు మరణించిన విద్యార్థి గురించి ప్రశ్నించారు.ఈ సమావేశంలో జడ్పీసీఈవో కన్నమ నాయుడు తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో కూటమి

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదాల సంఘం రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నెల్లూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో చల్లా వెంకటయ్య అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వడ్డెర వృత్తిదాల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చినది. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి బీసీలలో అత్యంత వెనుకబడిన వారు వడ్డెర లే అని వడ్డెర వృత్తిదారులు మరియు వడ్డెరలు సమాజంలో వివక్షకు గురవుతున్నారని వారికి సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని వడ్డెర వృత్తిదారులకు వడ్డెరలకు భద్రత ఎంతో అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు. గతంలో ఎప్పటినుంచో వడ్డెర వృత్తిదారుల సంఘం ఈ రక్షణ చట్టం కొరకు అనేక పర్యాయాలు ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చి డిమాండ్ చేస్తున్నదని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. నేటికీ అనేక ప్రాంతాలలో వడ్డెరల పై దాడులు దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నవి మరియు మహిళలు చిన్నారులపై అత్యాచారాలు నేటికీ జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ పాలకులకు ఏమాత్రం వడ్డెరల భద్రత పట్టడం లేదు కావున ఎస్సీ ఎస్టీల తరహాలో వడ్డెరలకు కూడా సామాజిక రక్షణ చట్టం వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలి వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. 50సంవత్సరాలకు పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీను వడ్డెర వృత్తిదారులకు వడ్డెరలకు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నపించుకుంటుంది. ఈ సమావేశానికి చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య పాల్గొని మాట్లాడుతూ సమగ్రమనై కుల గణన ను జరపాలని ఏ కుల సామాజిక వర్గంలో ఎంతమంది ఉన్నారని తేల్చాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఎన్నికల ముందు వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చింది ఆ హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగముగా ఆదరణ పథకం 2 వెంటనే అమలకు పూనుకోవాలని వృత్తిదారులకు అధునాతనమైన మరియు వారికి కావలసిన పరికరాలను 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల మహాసభలు సెప్టెంబరు 10వ తేదీ లోపల పూర్తి చేసుకోవాలని సెప్టెంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర మహాసభలు జరపాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినది ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర నా766యకులు చల్లా వెంకటయ్య, బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, బత్తల నాగరాజు, బత్తల రత్తయ్య, మల్లె అశోక్ ,మల్లె నాగార్జున, మల్లె సింహగిరి, విరగ దండ్ల రమణ, తమ్మిశెట్టి నాగ, ఉప్పుల ఏడుకొండలు, బండి శీను, పి రవిచంద్ర ,బి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగరం ఎంపీడీవోగా ఆనంగి మధుసూదన్ రావు

విశాలాంధ్ర -అనంతసాగరం : సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవో మధుసూదన్ రావు చిత్తూరు జిల్లాకు బదిలీ అయి తిరిగి అనంతసాగరం మండల ఎంపీడీఓ గా నియమిస్తూ నెల్లూరుజిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతసాగరం ఎంపీడీవోగా మధుసూదన్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

పోషకాహార బిస్కెట్ 'సూపర్ ఎగ్ మిల్క్' బిస్కెట్ ను విడుదల చేసిన ఐటిసి

విశాలాంధ్ర- నెల్లూరు: పోషకాహారాన్నిఅందించడంలోతమ సహకారాన్నినొక్కిచెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫిస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) చైర్మన్ మదన్ మోహన్ మైతీ, ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్, సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులు సీఈఓ అర్చన సిన్హా పాల్గొన్నారు . పిల్లల అభివృద్ధి చెందుతున్న సంవత్సరాల్లో గుడ్డు పాలు రెండూ చాలా కీలకమని ప్యానెల్ లోని సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. విటమిన్లు ఎ, డి, ఇ, ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్‌కు మూలం అని వెల్లడించారు. పాలు, గుడ్డు వినియోగం పిల్లలకు మరింత ఉత్తేజాన్ని అందించేలా వినూత్న మార్గాలను ప్యానెల్ చర్చించింది. ఈ పరిజ్ఞానం ఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగా పరిశ్రమ అంతరాన్ని అర్థం చేసుకుంటూ, ఐటిసి సన్‌ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్‌ను 'గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది. పిల్లలు పోషకాహారాన్ని పొందేలా ఐటిసి యొక్క ఉత్పత్తి అభివృద్ధి బృందం ఈ బిస్కెట్‌ను జాగ్రత్తగా రూపొందించింది. ఇంకా, "సూపర్ కాంబో, సూపర్ టేస్టీ" అనే ట్యాగ్‌లైన్, తమ వినియోగదారులకు 'గుడ్ ఫర్ యు ' ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసి ఫుడ్స్ యొక్క బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్, సీఓఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్‌ఫీస్ట్ ఎగ్ %d% మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5, రూ. 10, రూ.30. ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

జిల్లాలో పలు స్టేషన్లను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ శనివారం దర్గామిట్ట, వేదాయపాలెం, వెంకటాచలసత్రం, మనుబోలు, పోర్టు, ముత్తుకూరు పోలీసు స్టేషన్లను ఎస్పీ కృష్ణకాంత్సందర్శించారు. ఈసందర్భంగా ఆయన పోలీసు స్టేషన్ పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్, చార్ట్ లను, స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేర మరియు శాంతి భద్రతల పరిస్థితులనుపరిశీలించిపోలీస్ స్టేషన్ పరిసరాలను పచ్చదనం పెంచాలని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని గ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులునిర్వహించాలని సూచించారు. ద్విచక్రవాహనాలను నడిపే పోలీస్ సిబ్బంది, అధికారులు తప్పక హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, బైకును కండిషన్ లో ఉంచుకోవాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. శిధిలావస్థలో ఉన్న వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయాలని ఆదేశాలు చేశారు. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి. హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయాలని,సదరు కేసులలో తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోటౌన్,రూరల్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పి లు,శ్రీ శ్రీనివాస రెడ్డి,శ్రీ శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పలు సమస్యలు గురించి మాట్లాడిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నెల్లూరు జిల్లాపరిషత్ సమావేశంలో రైతు సమస్యలను ప్రస్తావించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రాళ్లపాడు రిజర్వాయర్ కెపాసిటీ 1.5 టీఎంసీలు కాగా, పూడికవల్ల 1 టీఎంసీ నీరు మాత్రమే నిల్వకు అవకాశం ఉంది. అందులో అర టీఎంసీ నీరు త్రాగునీటికి సరిపోతుంది. మిగిలిన అర టిఎంసీ నీళ్లతోనే 16 వేల ఎకరాలు తడవాలి. సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఏ గొట్టిపాటి కొండపనాయుడు ఛానల్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల సోమశిల నుంచి రాళ్లపాడుకు నీరు సక్రమంగా అందడం లేదు. కాంట్రాక్టర్ కేవలం మట్టి పనులు మాత్రమే చేసి వదిలేసారు. కెనాల్ పనులు త్వరగా పూర్తిచేసి రాళ్లపాడు ఆయకట్టుదారులను కాపాడండి. గతంలో రెండుసార్లు వరదలకు రాళ్లపాడు రిజర్వాయర్ కట్ట తెగింది. కనీసం స్టాప్ లాక్ లు కూడా లేవు. ఈసారి వరదలు వస్తే, గేట్లు పనిచేస్తాయో లేదా అన్న అనుమానాలు ఉన్నాయి. వెంటనే స్టాప్ లాక్ లు ఏర్పాటు చేయాలి.మోపాడు చెరువుకు తలుపులు సక్రమంగా లేక నీరంతా వృధాగా పోతుంది. అధికారులను అడిగితే కనీసం మెయింటెనెన్స్ నిధులు కూడా లేవని చెబుతున్నారు. వర్షాలు కురిసి, నీరు చేరే లోపు చెరువు తలుపులు బిగించాలి.ఏ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తావించిన అంశాలపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం.:U65922MH2005PLC272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

[illegible]

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నెం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖా పెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
[illegible] (రుణగ్రహీత) [illegible] (సహ-రుణగ్రహీత) LP0000000079064	30-జులై-24/ [illegible] 15-జులై-24 నాటికి రూ.1145876/-	[illegible]

[illegible]

తేదీ: 11.08.2024
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఎస్టీఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని ఎంపిఆర్ యు.టీ.ఎఫ్ భవనం నం దు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 వసంతా లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రాపూరు మండలశాఖ ఆ ధ్వర్యంలో పతాకావిష్కరణ,కేక్ కటింగ్ ,మరియు బైకు ర్యాలీ నిర్వ హించడం జరిగింది.ఈ సమావేశం లో పాల్గొన్న సీనియర్ నాయకులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నిరంతర ఉద్యమాలతో ,ఉద్యమ రథసారథి గా దాదాపు లక్ష మంది సభ్యత్వం కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్టీఎఫ్అని తెలియజేస్తూ,ఈ సంవత్సరం డిసెంబరు నెలలో స్వర్ణోత్సవ వేడుకలను కాకినాడ లో ఘనంగా నిర్వహించడం జరుగు తుందని. ఉపాధ్యాయులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ యు.టి. ఎఫ్ రాపూరు కార్యకర్తలు సి.హెచ్. సుందరయ్య, కె.నాదానందరావు, బి.అంకయ్య, జి.పెంచలనర్సయ్య, కె.వి.బి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్.సుబ్రమణ్యం ,ఆర్.శ్రీనివాసులు, ఎమ్.సురేష్, డి.రాజేష్, పి.డి. సుదాకర్, ఎ.శివసాయి పాల్గొన్నారు.

ఓణీల ఫంక్షన్ కు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి, ఎమ్మెల్సీ శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం వరపర్లవారిపాలెంకు చెందిన చేబ్రోలు వెంకటేశ్వర్లు, చిన్నమ్మాయి మనవడు మనవరాళ్ల పంచెకట్టు, ఓణిల కార్యక్రమం శుక్రవారం రాత్రి కందుకూరు పట్టణంలోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో జరగగా, వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని రాపూరులో గల ఆంధ్రప్ర దేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠ శాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. క్రిష్టియా నా జేమ్స్ తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజను ల సంప్రదాయాలు,ఆచారాలు అల వాట్లు మరియు గిరిజనుల స్వావ లంబన కోసం ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) 1995 ఆగస్టు 9వ తేది న నిర్ణయించింది.ప్రపంచ వ్యాప్తం గా గిరిజన జనాభా 37 కోట్లుగా వుం దని, మన భారతదేశంలో 10 కోట్ల కు గిరిజన జనాభా వున్నారని తెలి పారు. అదేవిధంగా మన రాష్ట్రంలో 33 గిరిజన తెగలు వున్నాయని, దేశ వ్యాప్తంగా 5000 లకు పైగా గిరిజన భాషలు వున్నాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని ప్రస్తుతం మన రాష్ట్రంలో గిరిజన విద్యార్థుల చదు వుల కోసం 190 కి పైగా గిరిజన గురుకుల విద్యాలయాలువున్నాయ ని, అదేవిధంగాఐటిడిఏ ల ద్వారా గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అ నేక రకాల కార్యక్రమాలు చేపడు తుందని .ప్రతి విద్యార్థి బాగా చదు వుకుని, భవిష్యత్తులో మంచి ఉద్యో గాలు తెచ్చుకుని ఉన్నతమయిన స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, విద్యార్థులు మరియు విద్యార్థు ల తల్లిదండ్రులు పాల్గొన్నారని కె.క్రిష్టియాన్ జేమ్స్ ఏపిటిడబ్లూఆర్ రాపూరుబాలికల పాఠ శాల ప్రిన్స్ పాల్ తెలియజేసారు.

సత్యవోలు పంచాయతీలో విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-కొండాపురం సత్యవోలు పంచాయతీ సత్యవోలు, లింగనపాలెం అగ్రహారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు వేర్వేరుగా జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు ఏకగ్రీవంగా గెలుపొందారని నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ మరియు మాజీ సర్పంచ్ గద్దె రాగయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్యవోలు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా నీరుకట్టు శ్రావణి, వైస్ చైర్మన్ గా వంకదారి వెంకటేశ్వర్లు అగ్రహారం పాఠశాల చైర్మన్ గా గోగుల రవళి వైస్ చైర్మన్ గా బొట్టా ప్రవీణ్ లింగనపాలెం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా బంకా రమాదేవి, వైస్ చైర్మన్ గా ధార్ల మాధవరావు ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన విద్యా కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా, ఇందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారి కు ధన్యవా దాలు తెలిపారు. పంచాయతీలో కొత్తగా ఏర్పాటైన ఈ నూతన విద్యా కమిటీలు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందించే అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా పాఠశాలల మరియు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చెయ్యాలని ఆకాంక్షించారు.

సన్నకారు రైతు మంజూరు చేసిన పోలానికి రిజెక్ట్ చేసిన వీఆర్ఓ: రైతు అవేదన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని షేక్ హాసిని భర్త ఖలీల్ 2010సం లో అసైన్ మెంట్ పట్టా మంజూరు చెసి యున్నారు దానిపై 2011, 20 17,2019 మరియు 2022 లో సన్న కారు రైతు సర్టిఫికెట్ పొందివున్నా మని 2024 సంవత్సరానికి సచివా లయం 3 వీఆర్ఓ విజయమ్మ తిర స్కరించందిని,ఇప్పటి దాకా సన్నకా రు సర్టిఫికెట్ ఇచ్చి ఇప్పుడు కావల ని వీఆర్ ఓ రిజెక్ట్ చెసింది. ఈవిష యం పై మిడియకు తెలియజెస్తూ రాపూరు సచివాలయం పరిధిలోని సర్వే నెంబర్ 1049/1 2010 లో ప్ర స్తుతం రాపూరు ఎంఆర్ఓ గా పనిచె స్తు శ్యామసుందరాజు 2010 లో డి.టి గా పనిచెసినప్పుడు అయనె స్వయంగా కొలతలు వెపించి అసైన్డ్ పట్టా మంజూరు చెసి వున్నారు దానికి సంబందించి పత్రాలన్ని వు న్నా దాని పై నాలుగు పర్యాయాలు సన్నకారు పట్టాలు ఇచ్చి వున్నారు. ఈ సంవత్సరం సన్నకారు సర్టిఫికెట్ కు అర్జి పెట్టు కొంటె వీఆర్ఓ విజయ మ్మ రిజెక్ట్ చెయడం జరిగింది.2011 నుండి సన్నికారు సర్టిఫికెట్ ఇప్పుడు ఎందుకివ్వరు అని అడుగగా అది చెరువులో వుంది సర్వేచెసుకోని వస్తె చూస్తానని నిర్లక్ష్యంగా సమా ధనం చెపుతుంది.విజయమ్మ అం దరి రైతులను ఇదె విదంగా విబ్బంది పెడుతుందని.ఎంఆర్ఓ ను 2010 లో మీరు రాపూరు లో డిప్యూటి తాహసీల్దార్ గా పనిచెసినప్పుడు అసైన్ మెంట్ పట్ట మంజూరు చెసి వున్నారని తెలియజెస్తే వీఆర్ఓ ను కలవమని చెపుతున్నాడని మీరించి ను పట్టా.బిట్ 3 వీఆర్ ఓ విజయ మ్మ నిర్లక్ష్యం గా సమాధానం చెపు తు అందరిని భాద పెడుతుందని. అమె చర్యలు తీసుకోవాలని,మాట్లా డినారు. 1049 సర్వే నెంబర్ లో 462 ఎకరా లు అనాదినంలో 1049 లో పట్టాలు మంజూరు చెసి వున్నారని పెద్ద చెరువు పై పక్కన వున్న పోలలో అనుకోని వున్న 42 ఎకరాలు మా త్రం చెరువు మునకలో వున్నది. అ పోలాలకు అక్వేషన్ కూడా జోరుగా లేదని మిడియా తెలియజెస్తున్నాని మాకు సన్నకారు సర్టిఫికెట్ మంజూ రు చెయించాలని రైతు షేక్ హసినా తెలియజెసారు.

సన్నకారు రైతు సర్టిఫికెట్ రిజెక్ట్‌పై వీఆర్ఓ వివరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని షేక్ హసిని భర్త ఖలీల్ సర్వే నెంబర్ 1049/1పోలానికి 2010 లో అసైన్ మెంట్ పట్టా మంజూరు చెసి వున్నా రని దాని పై సన్నకారు సర్టిఫి కెట్ ఇచ్చి వున్నారని ఇప్పుడు వీఆర్ ఓ రిజెక్ట్ చెసారని షేక్ హసిని మిడి యకు ఇచ్చిన వార్తకు రాపూ రు సచివాలయ 3 వీఆర్ఓ విజయ మ్మ వివరణ తెలియజెస్తూ రాపూరు రేవెన్యూ పరిధిలోని 1049/1 లోని విస్తీర్ణలో 4.75 సెంట్లు పోరంబోకు భూమి ఆర్ఎస్ఆర్ ప్రకారం చెరువు గా నమోదు కాబడినదని,ఆర్డేడీ దారులైన హాసిని భర్త ఖలీల్ అను వారు సదరు సర్వేనెంబర్ 1049/1 లో విస్తీర్ణంలో ఉన్న 4.75 సెంట్ల భూమికి సన్నకారు కు అర్జీ దాఖలు చెసివున్నది.సదరు భూమి చెరువు పోరంబోకు లో వున్నది అందువలన సదరు అర్జీని తిరస్కరిస్తూ అర్జీదారు లైన షేక్ హసిని అనువారికి పేపర్ మీద ఎండార్సు మెంట్ కూడా ఇవ్వ డం జరిగిందని వివరణ ఇవ్వడం జరిగిందని వీఆర్ఓ విజయమ్మ వివ రణ తెలియజెయడం జరిగింది.

రైతుల బాగోగులు పట్టించుకోండి
-కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జడ్పి సమావేశంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అవసరమైన విత్తనాలు సకాలంలో అందించి రైతుల బాగోగులు పట్టించుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు. శనివారం నెల్లూరులో జరిగిన జిల్లా ప్రజా పరిషత్వర్వ సభ్యసమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దగదర్తి, బోగోలు మండలాలలో విత్తన కొరతను తీర్చాలన్నారు. సోమశిల జలాల కేటాయింపులో జలదంకి, కావలి, బోగోలు, దగదర్తి మండలాలకునీటి కేటాయింపులుపెంచాలన్నారు. నియోజకవర్గంలో కాలువల పూడిక గత ఐదేళ్లలో చేపట్టలేదని వెంటనే చేపట్టి సాగునీరు అందేలా చూడాలన్నారు.నీటి కేటాయింపుల విషయంలో కొంత అన్యాయం జరుగుతుందని, అందుకే డెల్టా, నాన్ డెల్టాపై రీ సర్వే చేపట్టాలన్నారు.నాటి పొలాలు నేడు నివాస యోగ్యమైన ప్రాంతాలుగా మారిపోయాయని అన్నారు. కొబ్బరిచెట్ల పెంపకంలో రైతులకు అవగాహన కలిగించాలన్నారు.హార్టికల్చర్ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గోదావరి జిల్లాలో రైతులు ప్రధాన ఆదాయ వనరుకొబ్బరి పంటఅనితెలిపారు.

యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా కందుకూరులోని దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్ (యూటీఎఫ్ ఆఫీస్) వద్ద యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ ముప్పరాజు కోటేశ్వరావు ఎగురు వేశారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చరిత్ర సంక్షోభాల నుంచి కొత్త శక్తులు ఉద్భవిస్తాయన్నారు. టీచర్ ఈ కార్యక్రమంలో మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్లు, జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, ఎం.మాధవరావు, ఎం.హనుమంతరావు, జి.మాధవరావు,ఎస్. శాంతకుమారి ఓ.వి. రమణయ్య, ఎం. కొండయ్య,జి.సతీష్, జి. శ్రీనివాసులు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మనుబోలు విజయా డైరీ అధ్యక్షుడుగా పచ్చిపాల

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు విజయా డైరీ అధ్యక్షుడు గా పచ్చిపాల శ్రీకాంత్ రెడ్డి ని ఎంపిక చేశారు. శనివారం స్థానిక విజయాడైరీ లో 10 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా శ్రీకాంత్ రెడ్డిని ఎన్నుకున్నారు. శ్రీకాంత్ ను పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా దేశభక్తి గీతాలతో హార్‌ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్ర మాన్ని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ప్రిన్సిపల్ సి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు సంయుక్తంగా భరతమాతను కీర్తిస్తూ దేశభక్తి గీతాలు ఆలపించారు. తొలుత పాఠశాల బృందంతో పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా వీఆర్సీ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ జాతీయ సమైక్యతను చాటేలా దేశభక్తి గీతాలు ఆలపించామని అన్నారు. తమ పాఠశాల కళావేదిక పై సాంస్కృతిక కార్యక్రమాల్ని ఎంతో ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ , పినాకపాణి, లోకేష్ బాబు, శ్రీవత్సల, జావీద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-అనంతసాగరం : జరిగిన సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో అనంతసాగరం మండలానికి ఎంపీడీవోగా తాజ్ మస్సురు కుప్పం నుండి బదిలీ పై వచ్చి స్థానిక మండలంలో ఆరు నెలలుగా ఎంపీడీవోగా విధులు నిర్వహించి తిరిగి చిత్తూరు జిల్లా కుప్పంకు బదిలీ అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల కార్యాలయ సిబ్బంది ఘనంగా ఆయన్ని సన్మానించారు. సహకరించిన ప్రతి మండల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ తాజ్ మస్సుర్ ధన్యవాదాలు తెలిపారు.

మనుబోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ శనివారం సందర్శించారు. మనుబోలు పోలీస్ స్టేషన్ను జిల్లా పోలీసు బాస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిసర ప్రాంతాలు పోలీస్ క్వార్టర్స్ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే చార్జిషీట్ వేయాలంటూ సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలని కోరారు. అనంతరం సిబ్బందితో కొవ్వొత్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాంబాబు, ఎస్ఐ అజయ్ కుమార్, ఏఎస్ఐ తిరుపాలు, రైటర్ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డి ,మాధవరావు, రమేష్ ,బాలాజి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా అదానీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ అదానీఫౌండేషన్ 28వ అదానీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పోర్ట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. యువకులు, మహిళలు, పిల్లలతో సహా 300 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు ఆదాని కృష్ణపట్నం పోర్టు పరిధిలోని పరిధిలోని19 మత్స్యకారుల సంఘాలతోపాటు పోర్టు పరిధిలోని 32 గ్రామాల్లో అదానీ ఫౌండేషన్ పనిచేస్తోంది. అదానీ ఫౌండేషన్ కమ్యూనిటీ ప్రభుత్వ భాగస్వామ్యంతో పనిచేస్తుంది. ప్రభుత్వం పాఠశాలలు, ముత్తుకూరు కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, తాగునీరు, గ్రామ పరిశుభ్రత, మహిళాసాధికారత,కమ్యూనిటీ ప్లాంటేషన్ అభివృద్ధిలో కీలకమైన అంశాలు, ఇందులో అదానీ ఫౌండేషన్ సిఎస్ఆర్ ప్రాజెక్టులనుఅమలు చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జీజే రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజనరీ బిజినెస్ లీడర్ గౌతమ్ భాయ్,అదానీ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డా.ప్రీతి జి అదానీ నేతృత్వంలో మేము కృష్ణపట్నం సైట్‌లో భాగస్వామ్య కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టలను అమలుచేస్తున్నామని అన్నారు.విద్య,ఆరోగ్యం, గ్రామపరిశుభ్రత,మహిళాసాధికారత, సహజ వ్యవసాయం, కమ్యూనిటీ ప్లాంటేషన్ మరియు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ పరిసర గ్రామాలలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ రాజన్ బాబు ,ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, గణేష్ శర్మ, జి వేణుగోపాల్, ముత్యం జయరామ్ వెంకటేష్ భాస్కరన్ రమేష్ బాబు జె శ్రీనివాసులు సిరియాల సత్యనారాయణ సరళ ఉమా ఫౌండేషన్ ప్రతినిధులు పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పంచాయితీ సర్పంచ్, కార్యదర్శుల శిక్షణ

విశాలాంధ్ర -అనంతసాగరం : మండల కేంద్రమైన అనంతసాగరంలో శనివారం మండల కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభమైన గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ శిక్షణా తరగతులు పరిపాలన అధికారి మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వీధి దీపాలు, మురికి కాలువలు, మౌలిక వసతులపై గ్రామ సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి డి రమేష్ పంచాయతీ కార్యదర్శులు జునైద్ అహ్మద్, ఎన్ పుల్లయ్య, మోహన్ కిషోర్, పవన్, శ్రావణి, మోహన్, రమణరావు, గ్రామ సర్పంచులు కే లక్ష్మీదేవి, బుజ్జమ్మ, లక్ష్మమ్మ, చలం శెట్టి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి సాగునీరు అందించాలి: అధికారులను ఆదేశించిన మంత్రులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరుజిల్లాలో నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరచి రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతి, సాగునీటి కాలువల స్థితిగతులపై సోమశిల, తెలుగుగంగ, కండలేరు ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులతో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ సోమశిల జలాశయం రక్షణ కోసం చేపడుతున్న పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ప్రధానంగా గేట్ల రోప్స్, హెడ్‌రెగ్యులేటరీ పనుల మంజూరుకు సంబంధించి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్, ఆర్థికశాఖ కార్యదర్శులతో ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడి త్వరగా అనుమతులు ఇప్పించాలని కోరారు. సోమశిలకు నీళ్లు వచ్చేలోగా ఆఫ్రాన్ పనులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి కాంట్రాక్టర్ చేత పనులు వేగం చేయించాలని సూచించారు. సోమశిల అభివృద్ధి పనులకు సరిపడ ఇసుకను ముందుగానే సిద్ధం చేసుకుని స్టాక్ పాయింట్‌లో అందుబాటులో వుంచుకోవాలని ఆదేశించారు. 18వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం కాగా, ఇందుకు కలెక్టర్ అనుమతి కూడా ఇచ్చారని, ఈమేరకు ఇసుకను సోమశిలకు తరలించి స్టాక్‌పాయింట్‌లో సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే పంటకాలువల్లో పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనులకుసంబంధించిప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు మొదలుపెట్టి రైతాంగానికి సాఫీగా సాగునీరందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇంకా ఏమైనా మిగిలిన పనులను కూడా గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నెలరోజుల లక్ష్యం పెట్టుకుని పూడికతీత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసారి జిల్లా రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందించేందుకు పక్కాగా నీటి పంపిణీ వ్యవస్థను పక్కాగా అమలుచేయాలని అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ గతంలో పెన్నానదికి ఐదులక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, ఆ సమయంలో చాలాచోట్ల పెన్నానది కట్టలు దెబ్బతిన్నాయని, వాటిని గుర్తించి కట్టలను ఇసుక బస్తాలు, ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పూడ్చాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల్లోగా పెన్నానది కట్టకు పడిన గండ్లు పూడ్చాలని సూచించారు. ఈ సమావేశంలో కావలి, కందుకూరు, వెంకటగిరి ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కురుగొండ్ల రామకృష్ణ, సోమశిల, కండలేరు జలాశయాలు, ఇరిగేషన్ ఎస్ఈలు ఎం.వి.రమణారెడ్డి, బి.వి.రమణారెడ్డి, కృష్ణమోహన్, డిప్యూటీ కలెక్టర్లు ప్రేమ్‌కుమార్, చిన్న ఓబులేసు, డిఎఫ్‌వో చంద్రశేఖర్, ఆత్మకూరు ఆర్డీవో మధులత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాను రమణమ్మ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం మున్సిపల్ కార్మికులు మాస్టర్ పాయింట్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కందుకూరు మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి ఉన్న కార్మికులే ఇప్పటికి ఉన్నారని రోజురోజుకీ మున్సిపాలిటీ పెరుగుతున్న కార్మికులను పెంచకపోవడంతో పని భారం ఎక్కువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చెత్త సేకరించే బండ్లు రిపేర్లు రావడంతో చెత్త సేకరించే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులి నాగేశ్వరరావు, ఈశ్వరమ్మ, మహేష్, పోతరాజు , కాలేశా తదితరు వర్కర్స్ పాల్గొన్నారు.

జెసిగా కొల్లబోతుల కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా కార్తీక్ నియామకమ య్యారు. 2020 బ్యాచ్‌కి చెందిన కార్తీక్ ప్రభుత్వ బదిలపై నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించునున్నారు.

ప్రకాశం జిల్లా ఎస్పీని కలిసిన మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ను ఒంగోలు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అనంతరం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి

హుండీ లెక్కింపు

ఆదాయము రూ12.44.608

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలం లోని అయ్యవారిపల్లి పంచాయతీ లోవెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఒక శనివారం ఆదాయం భక్తుల ద్వారా వివిధ రూపాలలో రూ12.44.608 వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ డిప్యూటీ కమిషనర్ కే బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 8074872332